# విదేశాల్లో చౌకగా వైద్యవిద్య: సదస్సులో వక్తలు

**జూబ్లీహిల్స్:** ఒకప్పుడు విదేశీ చదువులు అంటే భయపడాల్సి వచ్చేది... కానీ ఇప్పుడు అవి మధ్య తరగతి ప్రజలకు కూడా అందుబాటులోకి వచ్చాయని వక్తలు పేర్కొన్నారు. ఫిలింనగర్ జర్నలిస్ట్ కాలనీలోని ఉన్న మెడికో అబ్రాడ్ ఆధ్వర్యంలో వైద్యవిద్య అందిస్తున్న దేశాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం సెమినార్ జరిగింది. సంస్థ మార్కెటింగ్ మేనేజర్ టీపీసీ రాజు, నారగోని, సత్యనారాయణ మాట్లాడారు. చైనా, ఉక్రెయిన్, బెల్లారస్, నేపాల్ ప్రాంతాల్లో ఇదే ఖర్చుతో వైద్యవిద్య చదువ వచ్చున్నారు. కార్యక్రమంలో నిర్వాహక సంస్థ జనరల్ మేనేజర్ యతిరాజులు, డైరెక్టర్లు సునీల్, రఘురాం, రాజారాం పాల్గొన్నారు.